




ఓటరు జాబితాపై సమీక్ష



మాట్లాడుతున్న కమిషనర్

నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని ఎన్నికల విభులకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో కమిషనర్ వికాస్ మర్మత్ సమీక్షించారు. ఆదివారం కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో భాగంగా స్పెషల్ సమ్మరి రివిజన్-2024, 117-నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తప్పుల లేని ఓటర్ల జాబితా తదితర అంశాలపై సమీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా మరణాలు, డబల్ ఎంట్రీలు, ఫేక్ ఓటర్లు, అందుబాటులో లేకపోవడం, శాశ్వతంగా చిరునామా మారడం వంటి సదరు ఫిర్యాదుల విషయంలో పోలింగ్ బూత్ ల అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు వారి పరిధిలో ఉన్న సూపర్వైజర్లు బి.ఎల్.ఓ. ల వద్ద పూర్తి డేటా ఉండేలా సంసిద్ధం చేసుకోవాలన్నారు. ఎఇఆర్ఓలు దేవి కుమారి, నిర్మలానంద బాబా,శ్రీనివాసరావు, ధనుంజయరెడ్డి, దశయ్య, ఈ.డి . టి. మాధవి,చక్రపాణి, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు రిమాండ్ నేపథ్యంలో..

టిడిపి నేతలపై నిఘా..!

- 144 సెక్షన్ అమలు
- నేడు రాష్ట్ర బంద్‌కు టిడిపి పిలుపు
- జిల్లా వ్యాపితంగా దీక్షలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఎసిబి కోర్టు రిమాండ్ విధించిన నేపథ్యంలో జిల్లాలో పోలీసులు అలర్ట్ అయ్యారు. జిల్లా వ్యాపితంగా 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్పి తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా దీక్షలు కొనసాగాయి. పోలీసులు ఎక్కడికక్కడే గృహనిర్బంధం చేశారు. ఆదివారం రాత్రి నుంచి పోలీసులు టిడిపి నేతలపై నిఘా పెట్టారు. ఎక్కడా ఎలాంటి నిరసనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నేడు రాష్ట్ర బంద్‌కు టిడిపి నేతలు పిలుపునిచ్చారు.



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు రిమాండ్ విధించిన నేపథ్యంలో జిల్లా వ్యాపితంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రోజులు నుంచి జిల్లా నేతలను గృహనిర్బంధం చేశారు. నేడు రాష్ట్ర బంద్‌కు టిడిపి అధిష్టానం పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు అధికారులు అలెర్ట్ అయ్యారు. ఆదివారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా టిడిపి నేతలు దీక్షలు చేపట్టారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వేదాయపాళెం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండే మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసం వద్ద పోలీసులు గృహ నిర్బంధం చేశారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని వేదాయపాలెంలో శాంతియుత నిరాహారదీక్ష చేపట్టగా పోలీసులు నిర్బంధించి స్టేషన్‌కు తరలించారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి రాజకీయ సమాధి కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నెల్లూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అస్లామ్ అన్నారు. కేవలం కక్ష పూరితంగానే

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయించాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని మాజీ మంత్రి పొంగూరు నారాయణ హెచ్చరించారు. నిరాహారదీక్షలకు టీడీపీ అధిష్టానం పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ టీడీపీ నేతలను అరెస్ట్‌లు చేపడుతున్నప్పటికీ నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం నెల్లూరులోని తన నివాసంలో మాజీ మంత్రి నారాయణను పోలీసులు రెండు రోజు కూడా హౌస్ అరెస్ట్ చేశారు.. ప్రజలు 2024లో తగిన బుద్ధి చెబుతారని చెప్పారు. రానున్నది టీడీపీయే అని తెలుసుకుని ఆయన లండన్ వెళ్లిపోయి ఇక్కడ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని ఎద్దేవాచేశారు. టిడిపి పాపులారిటీ తగ్గించేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సమాజంలో నిరసన తెలియజేసే హక్కు అందరికీ ఉందని తెలిపారు.

అధికారం వస్తే.. ఒక్కడ్ని కూడా వదలం..

రాష్ట్ర భవిష్యత్తు కు మార్గదర్శకులు చంద్రబాబు నాయుడ్ని కుట్ర పూరితంగా అరెస్ట్ చేశారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. అధికారం వచ్చిన రోజు నుంచి.. మా ప్రత్యర్థులకు కౌంట్ డౌన్ స్టార్ట్ అవుతుందని.. ఒక్కర్ని కూడా వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.. మాజీ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి రిలే నిరాహార దీక్షకు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ భవన్‌కు వెళ్ళనివ్వకుండా కోటంరెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు.. ఈ క్రమంలో ఇంటి చుట్టూ పోలీసుల ఉన్న వారి కళ్ళు కప్పి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గోడదూకి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.. అనంతరం రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడుని కావాలనే అక్రమ కేసులు ఇరికించారని... జగన్మోహన్ రెడ్డి సైకోలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. వంద కోట్లు దోచుకున్న అనిల్ నోరు అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తు లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.. చంద్రబాబు మచ్చలేని నాయకుడు కాబట్టే ఆయనకు బెయిల్ రావాలని రాష్ట్ర ప్రజలు అందరూ.. ఇంట్లో కూర్చుని పూజలు చేస్తున్నారని అన్నారు.. చంద్రబాబు మీద కక్ష సాధింపు చర్యలను ప్రజలం దరూ గమనిస్తూనే ఉన్నారని.. వచ్చే ఎన్నికల్లో చెంపలు పగిలేలా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి లెక్కలూ సరి చేస్తామని.. అధికారులను సైతం వదలమని అన్నారు.. బాబుకు బెయిల్ రావడం.. టిడిపి అధికారంలోకి రావడం రెండూ ఖాయమని కోటంరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. పాల్గొన్నారు. నెల్లూరు సిటీ అబ్జర్వర్ కరీముల్లా, మాజీ కార్పొరేటర్ లు,అనుబంధ సంఘ నాయకులు, డివిజన్ అదేక్షులు పాల్గొన్నారు.



. కావలి నియోజక వర్గంలో దీక్షలు చేస్తున్న టిడిపి నేతలు

విద్యారంగ, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్‌ఎఫ్‌ఐ-డివైఎఫ్‌ఐ డిమాండ్ - విజయవంతంగా ముగిసిన జీపు జాతా

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యారంగ, నిరుద్యోగుల సమ స్యలను పరిష్కరించాల్సిందేనని పలువురు నాయకులు పేర్కొన్నారు. విద్యా రంగ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు చేపట్టిన జిల్లా జీపు యాత్ర ఆదివారం నాటితో ముగిసింది. ఈ జీపు యాత్ర ముగింపు సందర్భంగా నగరంలోని సర్వోదయ కళాశాలలో సభను నిర్వహించారు. సభకు ముఖ్యఅతిధిగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు , ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.రమణయ్య హాజంయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యారంగ, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన యాత్ర జయప్రదమైందన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినందుకు సంతోషపడాలో , బాధపడాలో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. అందుకు కారణం రాష్ట్రంలో నూతనంగా 5 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి , ఆయా కళాశాలల్లో అందుబాటులోకి వస్తున్న 750 సీట్లలో మేనేజ్మెంట్ 35 శాతం, ఎన్నారై 15 శాతం కేటాయించి అంటే 350 సీట్లు పేద విద్యార్థులకు కడుపు కొట్టి మేనేజ్మెంట్ కేటాయించడం మంచిది కాదన్నారు. గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో మెరుగైన వసతులు కల్పించి పేద విద్యార్థులకు డాక్టర్ అయ్యేవిధంగా ప్రభుత్వమే ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలో విద్యారంగా నిరుద్యోగ, సమస్యలు ,పరిష్కారానికై ఈ నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ యాత్ర దిగ్విజయంగా సాగిందన్నారు. ఈ యాత్రలో జిల్లా మొత్తం ఎనిమిది నియోజకవర్గాలు ,29 మండలాల్లో మొత్తం 810 కిలోమీటర్లు సాగిన జీపు యాత్ర విద్యారంగా సమస్యలు నిరుద్యోగ ,సమస్యలు తెలుసుకుందన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా మొత్తం ఆరు రోజులు జీపు యాత్రలో 48 ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల పాఠశాలలు అనేక హాస్టల్లో పరిశీలించి విద్యార్థుల సమస్యలను గుర్తించామన్నారు. 18 ప్రభుత్వ కళాశాలలను, గురుకుల పాఠశాలలో బాలసదనలు అనేక హాస్టల్లో వార్డెన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులకు రావాల్సిన ట్రంకు పెట్టులు, బెడ్ షీట్లు, ప్లేట్లు, సరిగ్గా లేవని బాత్రూమ్స్ ,తాగడానికి వాటర్ కూడా సరిగ్గా లేవన్నారు. ప్రత్యేకించి గవర్నమెంట్ స్కూళ్లలో , కాలేజీలో అన్ని సబ్జెక్టులకు టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. జిల్లాలో పరిశ్రమ స్థాపనకు రైతుల నుంచి భూములు స్వీకరించే సమయంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశం కల్పించి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోలేదన్నారు. నిరుద్యోగ సమస్య జిల్లాలో ఎక్కువగా ఉందని జీపు జాత సందర్భంగా గుర్తించామన్నారు. ముగింపు సభా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముగింపు సభలో మాట్లాడుతున్న ఎంవి రమణయ్య

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అల్లూరు

శ్రీవాత్సవ చెస్ట్ అండ్ చిల్డ్రన్స్ క్లినిక్. నెల్లూరు, కమ్యూనిటీ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అల్లూరులోని రామకష్ణ పీజీ కళాశాల ఆవరణంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.చిరంజీవి, ఊపిరితిత్తుల వైద్యనిపుణులు డాక్టర్ కె.కళ్యాణి పాల్గొని వైద్యసేవలందించారు. పి.హెచ్.పి జిల్లా కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, అల్లూరు మండల నాయకులు ఓ. మస్తానయ్య, ఎం.దయాకర్ రావు, డి.విజయ్ కుమార్, ఆర్. వెంకయ్య, ఎం.సాయినాథ్ సింగ్, వై.వెంకట్రావు,షేక్ బషీరు ఎం. విక్రమ్, డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సమస్యలు పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని, ముస్లిం స్వర్ణకారులకు విధాలా అండగా ఉంటానని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలో జరిగిన రాష్ట్ర ముస్లిం స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత రాష్ట్ర ముస్లిం స్వర్ణకారుల సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇస్మాయిల్ ఖాదరీని ఎంపి అభినందించారు. స్వర్ణకారులను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధిక సంఖ్యలో స్వర్ణకార వత్తి చేపడుతున్న స్వర్ణకారుల ఇబ్బందులను విన్న తర్వాత బాధ కలుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారుల సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతుగా కషి చేస్తానని ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులకు అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 34వ డివిజన్ ఇంచార్జ్ రియాజ్, స్థానిక కార్పొరేటర్ సత్తార్ వైఎస్ఆర్సిపి నాయకులు, పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జీలు, రాష్ట్ర, జిల్లా స్వర్ణకార సంఘం సభ్యులు, నాయకులు ఉన్నార.





మాట్లాడుతున్న కిలారి వెంకటేశ్వర్లు

'సిపిఎస్'ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డివిజన్ ఐదు మండలాల యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన్‌లో జిల్లా కార్యదర్శి పి.మురళీ కష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగినది. ముఖ్య అతిథిగా జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. విద్యారంగ పరిణామాలు,. జిఒ నెంబర్ నెం117 రద్దుచేయాలని, యుటిఎఫ్ స్వర్ణోత్సవాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ ను పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో కందుకూరు ప్రధానకార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు, వి.వి.పాలెం అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు మన్నం మాధవ రావు ,సిహెచ్ శ్రీనివాసులు,ఉలవపాడు అధ్యక్ష, ప్రధానకార్యదర్సులు నాగేంద్రరావు, జాలయ్య, సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వర రావు, రమణయ్య, పవని రమేష్ బాబు,ఎం.శ్రీనివాసులు, జి.సతీష్ బాబు,మోడల్ స్కూల్ రాష్ట్ర నాయకులు బోసుబాబు గారు పొన్నలూరు, గుడ్లూరు, లింగసముద్రం కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు సమీపంలో నివసిస్తున్న నిరుపేదలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. సేవా సమితి కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో రగ్గులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతాదక్పథంతో ఆలోచించి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలన్నారు.విశ్వ, నితీష్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



భక్తులకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అంకమ్మ దేవాలయ పునర్ నిర్మాణానికి సహకరించిన భక్తులకు కమిటీ సభ్యులు ఆదివారం కతజ్ఞతలు తెలిపారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి ఆర్థికంగా ఇతర విధాలుగా సహకరించిన వారందరికీ పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు.7వ తేదీన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి వెన్నంటి ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులు దివి లింగయ్య నాయుడు, తలపనేని వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు, వెంకట్ రెడ్డి. సూరం వేణుగోపాల్ రెడ్డి, ఆవుల మాధవరావు కే వసంతరావు ,ఎంవి మురళీమోహన్, కే మాలకొండయ్య ఉన్నారు.

చంద్రబాబు అరెస్టు సమంజసమే : వైసిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్ ప్రజా విజయమని వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుకు సిఐడి కోర్టు ఆదివారం రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లా డుతూ చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేయడం సమంజసమేనన్నారు.

కొనసాగిన టిడిపి నిరసనలు



కందుకూరులో రాస్తారోకో చేస్తున్న దృశ్యం


ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గంలో రెండో రోజు నిరసనలు కొనసాగాయి. ఆదివారం తెల్లవారు జామున కూడా బడేవారిపాలెంలోని ఇంటూరి నాగేశ్వరరావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రావద్దంటూ నోటీసులు ఇచ్చారు. నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, పోలీసులను అడ్డుకొని నాగేశ్వర రావుని ఇంట్లో నుంచి బయటకు తీసుకొచ్చారు. తర్వాత పక్కనే ఉన్న పామూరు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. అక్కడ పోలీసులకు, పార్టీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు టిడిపి కార్యకర్తలు, నాయకులను పక్కకు నెట్టేసి, నాగేశ్వరావుని అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కందుకూరు పోలీస్టేషన్‌కు తరలిస్తున్నట్లు ముందుగా సమాచారం ఇచ్చి, తర్వాత నాటకీయ ఫక్కీలో వలేటివారిపాలెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న పార్టీ శ్రేణష్టులు పోలీస్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు చేశారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావుతో నాయకులు దీక్షకు కూర్చున్నారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పార్టీ సీనియర్ నేత కె మాల్యాద్రితో పాటు పలువురు నాయకులు పూలమాలవేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు.

కందుకూరులో రాస్తా రోకో

నారా చంద్రబాబు నాయుడుకు రిమాండ్ విధించడాన్ని నిరసిస్తూ కందుకూరులోని పామూరు రోడ్డు జంక్షన్ లో ఆదివారం రాత్రి టిడిపి శ్రేణులు మానవహారం చేపట్టారు. టిడిపి శ్రేణులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

నెల్లూరు :టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన నిరాహార దీక్షలను భగ్నం చేసేందుకు పోలీసులు యత్నించారు. టిడిపి నాయకులను రెండో రోజు హౌస్ అరెస్టుల పర్వం కొనసాగించారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డికి పోలీసులు నోటీసులు అందజేసి ఇంటి నుంచి బయటకు రానివ్వకుండా నిర్బంధించారు. మాగుంట లే అవుట్ ప్రాంతంలోని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలను వారి ఇళ్ల వద్ద పోలీసులు నోటీసులు అందజేసి గృహ నిర్బంధం చేశారు. పోలీసులు ఆంక్షలను విధించినా వాటిని ఛేదించుకుని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తన ఇంటి ప్రహరీ గోడను ఎక్కి స్నేహితుడి కారులో నగరంలోని టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న నిరాహార దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబుని బలవంతంగా అరెస్టు చేసి తీసుకెళ్ళడాన్ని ప్రజలందరూ గమనించారన్నారు.

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం రూరల్ నియోజకవర్గంలోని వేదాయపాలెం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 29వ డివిజన్ టిడిపి నాయకులు శాంతియుతంగా నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న ఐదవ నగర పోలీసులు టిడిపి నాయకులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.



నెల్లూరులో..

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని అన్ని శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ముందుకు సాగి సమస్యలపై నినదించాలని ఎపి కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఎపి రెవెన్యూ అసోసియేషన్ భవన్ ఆవరణంలో జిల్లా స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాజన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎపిజెఎసి అమరావతి అసోసియేట్ ఛైర్మన్ ఈవిఎం శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి ఓవి ప్రసాద్ తోపాటు ఎపి కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అల్లం సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కింద స్థాయిలో అతి తక్కువ వేతనానికి సమయపాలన లేకుండా కూడా పనిచేస్తున్నారన్నారు. ఉద్యోగులు సమస్యలను పక్కన పెడితే ముందు సంఘాన్ని బలోపేతం చేసుకుని తర్వాత సమస్యలపై నినదించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో క్రింది స్థాయిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సాధకబాధకాలు కూడా పరిగణలోనికి తీసుకుని వేతనాలు పెంపుదల చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరముందన్నారు. అక్టోబర్‌లో రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయబోయే మహాజన సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అసోసియేట్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలతో పాటు చిన్న ఉద్యోగులు అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కూడా పట్టించుకోవడంలేదన్నారు. ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ జెఎసి అమరావతి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి సమస్యలు కూడా ప్రభుత్వం పరిష్కరించే విధంగా చొరవ చూపాలని కోరారు. ఒంగోలు జిల్లా జేఏసీ చైర్మన్ పి వేణు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమస్యలు పరిష్కారమయ్యే మార్గం కనబడుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏకతాటిపై తెచ్చి సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం ఏపీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ అన్నారు. జెఎసి బలోపేతానికి అన్ని జిల్లాల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరు ఏకమై సమస్యలపై పోరాడుతున్న జేఏసీకి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. జెఏసి జిల్లా కమిటీ ప్రతినిధులు మస్తానయ్య, ఆనంద్ బాబు, రాజేష్, కష్ణ, జలేంద్ర, బాలాజీ, మహేష్ బాబు ,వెంకటేష్, రాధమ్మ విజయ్ కు మార్ ఉన్నారు.



విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ మున్సిపల్ హైస్కూల్‌లో గత ఏడాది 6వ తరగతి నుంచి 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభను కనపరిచి, అత్యధిక మార్కులు సాధించిన 501 మంది విద్యార్థులకు ఈ నెల 12వ తేదిన నగరంలోని టౌన్‌హాల్‌లో జరిగే కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నగరంలోని ఓ ప్రయివేట్ భవనంలో ఇంటర్నేషన్ హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడారు. తిరుపతి సిమ్స్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్, ఫార్మర్ డైరెక్టర్ , ప్రముఖ కార్డియాజిస్టు డాక్టర్ గంగపట్నం సుబ్రహ్మణ్యం ధాతృత్వంతో ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు.నిర్వాహకులు కల్పం రమేష్, ఉద్దండి అమరలింగం, అచ్యుత తిరుమల రాజు ,జడపల్లి రాజారావు, చేజర్ల సుధాకర్ రావు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 15,16,17తేదీల్లో మూడు రోజుల పాటు నగరంలో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం ఆల్ ఇండియా కౌన్సిల్ సమావేశాలకు మద్దతుగా ముత్తుకూరు గేట్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం నగరంలో జరగనున్న ఆల్ ఇండియా కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయాలని కోరుతూ రామకోటయ్య నగర్ . కొత్తూరు . శ్రీలంక కాలనీ సెంటర్లలో గోడపత్రికలను అతికించే కార్యక్రమం చేపట్టారు. ఈ బహిరంగ సభకు ముందుగా విఆర్ సి నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం నిర్వహించే సభకు సిఐటియు ఆల్ ఇండియా నాయకత్వం వహిస్తుందన్నారు. సిఐటి యు రూరల్ నాయకులు బి నాగేశ్వర్ రెడ్డి. భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్. శాఖ కార్యదర్శి ఎస్కె రహీం. ఎం మనీ. ఆర్ కుమార్. ఎం రాజ. గణేష్. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని బాలాజీనగర్‌లో నిర్మించనునన జిల్లా బలిజ భవన నిర్మాణ పనులకు నగర శాసనసభ్యులు పి అనీల్‌కుమార్ , శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోవు బలిజ భవన శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు పెద్దలు, బలిజ సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్‌సి రామచంద్రయ్యకు కతజ్ఞతలు తెలిపారు. 15వ డివిజన్ ఇన్‌ఛార్జి గణేశం వెంకటేశ్వర్లురెడ్డి, ఏ.పి. ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డ్కెరెక్టర్ కొణిదల సుధీర్, నగలపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహారావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు వందవాశి రంగా, సూరిశెట్టి నరేంద్ర పాల్గొన్నారు.



64 శాతం నాడు-నేడు పనులు పూర్తి

సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారిణి సిహెచ్ ఉషారాణి

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడమే కాకుండా అదనపు తరగతి గదులు నిర్మించి నిరుపేదలకు విద్యను అందుబాటులోకి తీసుకు రావాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు పనులకు శ్రీకారం చుట్టింది. పాఠశాలల కమిటీల పర్యవేక్షణలో జిల్లాలో నాడు - నేడు ఫస్ట్ ఫేజ్ పనులు పూర్తి చేశారు. సెంకడ్ ఫేజ్‌లో జిల్లాలో దాదాపుగా 64 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామంటున్న సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారిణి సిహెచ్ ఉషారాణి మాటల్లో మరిన్ని వివరాలు..

ప్రశ్న. నాడు-నేడు మొదటి ఫేజ్‌లో పనులు ఎన్ని పాఠశాలల్లో నిర్వహించారు. నిధుల ఏమేరకు ఖర్చు చేశారు..?

జవాబు. నాడు–నేడు మొదటి ఫేజ్ అభివృద్ధి పనులు 1,059 పాఠశాలల్లో నిర్వహించాం. ఈ పనులు నిర్వహణకు రూ.283.50 కోట్ల నిధులు ఖర్చు చేశాం. 945 పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం చేశాం. అదే విధంగా 1053 పాఠశాలల్లో మరమ్మతులు చేశాం. 1048 పాఠశాలలకు విద్యుత్తు సౌకర్యం కల్పించడంతోపాటు ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక వసతులు కల్పించాం. 1041 పాఠశాలల్లో ఆర్‌ఓ సిస్టమ్ ఏర్పాటు చేసి పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాం. బోర్లు వేయించడం వంటివి చేశాం. 911 పాఠశాలలకు విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చొని చదువుకొనేందుకు అనుకూలంగా డస్కులు పంపిణీ చేశాం. 1055 పాఠశాలల్లో గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేశాం. 1029 పాఠశాలలకు పెయింటింగ్ వేయించి అందమైన, అహ్లాదభరితమైన వాతావరణం సృష్టించాం. 812 పాఠశాలల్లో స్మార్టు టీవీలు ఏర్పాటు చేసి ఇంగ్లీషు ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చాం. 44 పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాము.

ప్రశ్న. నాడు-నేడు సెకండ్ ఫేజ్ కింద ఎన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారు.. ఎస్టిమేషన్లు ఎంత వేశారు. ప్రభుత్వం అడ్వాన్స్‌గా ఎంత నిధులు విడుదల చేసింది..?

జవాబు. నాడు – నేడు సెకండ్ ఫేజ్ కింద జిల్లా వ్యాప్తంగా 1112 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. వేసవి సెలవులు పూర్తయ్యేలోగా ఈ పనులు పూర్తి చేసి రానున్న విద్యా సంవత్సరానికి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ సెకండ్ ఫేజ్‌లో పనులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 864 ప్రాథమిక, 136 ప్రాథమికోన్నత, 247 ఉన్నత పాఠశాలలు, 108 అంగన్‌వాడీ కేంద్రాలు, 22 జూనియర్ కళాశాలలు, ఒక డైట్ కళాశాల, ఒక బిఇడి కళాశాలను ఎంపిక చేసింది. వీటన్నింటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.478.12 కోట్లు నిధులు వ్యయం చేయాల్సి వస్తుందని అంచనా వేయగా, ఇప్పటి వరకు రూ.161.70 కోట్ల నిధులు ఖర్చు చేశాం. ఈ నిధులతో పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, ప్రహరీలు, బల్లలు, కుర్చీలు, డెస్కులు, రన్నింగ్ వాటర్, గ్రీన్ చాక్‌బోర్డులు, లైట్లు, ఫ్యాన్లు, బాలబాలికలకు వేరువేరుగా మరుగు దొడ్ల నిర్మాణం పూర్తయ్యాయి.

ప్రశ్న. జిల్లాలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు పరిధిలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉన్నాయి.. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు ఎంపిక చేసిన విద్యార్థులందరూ పాఠశాలలకు వస్తున్నారా..?

జవాబు. జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు పది అందుబాటులో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒక్కొక్క పాఠశాలలో 6వ తరగతిలో 40మంది విద్యార్థుల ప్రవేశానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. 7,8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తును ఆహ్వానించాం. దరఖాస్తు చేసుకున్న పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికల్లో అర్హులైన వారితో సీట్ల భర్తీ దాదాపుగా పూర్తి చేశాం. ఎస్ఆర్‌పురంలో 5వ తరగతికి, 8వ తరగతికి సంబంధించిన రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయి. తడలో 8వ తరగతి విద్యార్థులు సీట్ల భర్తీ అయినప్పటికీ ఎక్కువ రోజుల నుంచి పాఠశాలకు రాకుండా ఇద్దరు విద్యార్థులున్నారు. ఈ విద్యార్థులు ఎందుకు తరగతులకు హాజరు కాలేదో విచారణ చేస్తున్నాం.

నిత్యావసర వస్తువులు వితరణ



ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న 28 మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, పిల్లల పేర్లు మీద పోస్టాఫీసులో ప్రతి నెలా రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. సంస్థ సంరక్షణలో ఉన్న చిన్నారి మైథిలికి ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా పేద పిల్లల సంరక్షణ, విద్య వైద్యం విభాగం మొదలు పెట్టి సంవత్సరం పూర్తయినట్లు తెలిపారు. పేద పిల్లల సంరక్షణ విభాగం కోసం అహర్నిశలు కృషి చేసి నేడు 28 మంది పిల్లలకు సంరక్షణ అందిస్తున్నామంటే దానికి కారణం డాక్టర్ బెజవాడ రవి కుమార్ అని తెలిపారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, డాక్టర్ అందితో మాట్లాడింది నేడు ఇంత మందికి అండగా నిలిచారన్నారు. ఎమ్‌విఎన్ ప్రసాదరావు, నేలటూరి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కె ఆనంద్ కుమార్– డాక్టర్ టి.మాధవి లత దంపతులు సంరక్షిస్తున్న ఇద్దరు పిల్లల్లో ఒకరైన మైథిలి పుట్టినరోజును నేడు సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లల మధ్య ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాట్లాడుతూ నేటివరకూ పేద పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకోని ప్రతినెలా సహాయం అందజేస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్ర ప్రసాద్ – రాధ దంపతులకు, డాక్టర్ బి.సతీష్ – డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు, డాక్టర్ పి శ్రీధర్ – డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ – డాక్టర్ టి మాధవి లత దంపతులకు, డాక్టర్ పి పద్మజకు, డాక్టర్ బెజవాడ వినీల్ – డాక్టర్ బెజవాడ సాల సదాప్స్ దంపతులకు, బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్ – శకుంతల దంపతులకు, పాదర్తి.వెంకటేశ్వర్లు – ప్రమీల దంపతులకు, ఎమ్ నితిన్ కుమార్ – నిఖిల దంపతులకు, డాక్టర్ ఎమ్.జ్ఞానేష్ రెడ్డి – శౌరీలు దంపతులకు, డాక్టర్ బెజవాడ.వినీల్ – డాక్టర్ బెజవాడ సాల సదాప్స్ దంపతులకు, చిన్నారి దాత కె సంజనాక్రిష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



ప్రజాశక్తి-కావలి : స్థానిక గుర్రం పెట్రోల్ బంకు వెనక ఉన్న ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన "జీవీకే గల్లీ క్రికెట్ పోటీల"ను ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి, ఎంఎల్ఎనే స్వయంగా బ్యాట్ పట్టి కొద్దిసేపు క్రికెట్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపెద్ద నగరాలకే పరిమితమైన గల్లీ క్రికెట్‌ను కావలిలో ప్రారంభించిన జి.విజయ్, కృష్ణ, జి.శ్రీనివాసులను అభినందించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, పెనుబల్లి అశోక్, డాక్టర్ కె సుబ్బారావు, గాదంశెట్టి వేణుగోపాల్, షేక్ చెన్నయ్య పాల్గొన్నారు.

144 సెక్షన్‌పై సిఐ అవగాహన



ప్రజాశక్తి-ఉదయగిరి : చిల్లర అంగడి, టీ తదితర దుకాణాల యజమానులకు 144 సెక్షన్‌పై సిఐ గిరిబాబు అవగాహన కల్పించారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో 144 సెక్షన్ అమల్లో ఉండగా దుకాణ యజమానులు ప్రజలందరూ ఈ నిబంధనలను పాటించాలన్నారు. తాజాగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు సర్దుమనిగేందుకు ప్రజల భద్రత దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ 144 సెక్షన్ అమలు పరిచామని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా గుంపులు గుంపులుగా ఉండటం ఏదైనా సభలో సమావేశాలకు అనుమతి లేదని నిబంధనలను అతిక్రమించిన అట్టివారు శిక్షార్హులని హెచ్చరించారు. ముఖ్యంగా దుకాణాల వద్ద గుంపు గుంపులుగా ఉండకూడదని పలువురు హోటల్స్, టీ అంగళ్లు చిల్లర దుకాణాల యజమానులకు 144 సెక్షన్ అమల్లో ఉండటానికి నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తలు పాటించాలని కోరారు.

చేపల పట్టివేత నిషేధం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గండిపాలెం జలాశయంలో ఆదివారం అక్రమ చేపల పట్టివేతను అధికారులు అడ్డుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని గండిపాలెం జలాశయం లోతట్టు ప్రాంతంలో అక్రమంగా చేపలు పడుతున్నారని సమాచారం అందడంతో జలవనరుల శాఖ అధికారులు చంద్రమౌళి, సురేష్ ఆ ప్రాంతానికి వెళ్లి నిందితులను, చేపలను వలపన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య శాఖ ఆదేశాల మేరకు ప్రస్తుత దశలో చేపలు గుడ్డు కలిగి ఉంటాయని చేపలు పట్టడం నిషేధమన్నారు. నిషేధ సమయంలో ఎవరైనా గండిపాలెం జలాశయంలో చేపల వేట చేపడితే అట్టివారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చవితి ఉత్సవాలు విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో జె.ఆర్.పేట ఎక్స్‌టెన్షన్ ఏరియాలో ఆదివారం ఉదయం వినాయక చవితి ఉత్సవాలకు గణేష్ భక్త మండలి సభ్యులు ధ్వజారోహణతో ఉత్సవాలను ప్రారంభించారు. 18వ తేదీ నుండి మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో పూజా కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల నృత్యాలు ఉద్యమహోత్సవాలు కమిటీ సభ్యులు తెలిపారు. మొదటిరోజు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కె.ఓబుల్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, జి నాగేశ్వరరావు, ఎ.సురేందర్ రెడ్డి, ఎపి వెంకటరెడ్డి, నలిశెట్టి శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్ల రెడ్డి, ఎస్.కె.కాజారెడ్డి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రమాణ స్వీకారం



ప్రజాశక్తి-అల్లూరు : అల్లూరులోని శ్రీ నూకలపాటి వెంకటేశ్వర్లు రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ బ్యాంక్ నూతన చైర్మన్‌గా మేడా శ్రీనివాసులు రెడ్డి, డైరెక్టర్లుగా కరేటి దైవాధీనం, గండవరపు శీనయ్యలు, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వీరికి సంబంధిత పత్రాలను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ డెల్టా ప్రాంతమైన అల్లూరులో సహకార సొసైటీల ద్వారా రైతుల బలోపేతానికి కృషి చేయాలని తద్వారా రైతులకు మేలు జరిగే కార్యక్రమాలు ఈ సొసైటీ ద్వారా ఎంపిక చేయబడిన డైరెక్టర్లు చైర్మన్ కృషి చేయాలని పేర్కొన్నారు. రైతుల సహకారంతో సొసైటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేసిన సభ్యుల పేర్కొన్నారు. అనంతరం వారికి ఎంఎల్ఎ శుభాకాంక్షలు తెలిపారు. రైతులు నూతన చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండ కృష్ణారెడ్డి, నీలం వెంకట సాయి కుమార్, ఎంపిపి శేశిరేఖ, దాసరి పోలయ్య, చెంతాటి, ప్రజా ప్రతినిధులు, మండల రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల ఐక్యతతో రాజ్యాధికారం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంబేద్కర్ ఇండియా ఆధ్వర్యంలో దళిత సోదరులు ఐక్యంగా కలిసి దళిత పంచాయితీలను సాధించుకోవాలని, దళితులంతా కలిసి ఉన్నప్పుడే రాజ్యాధికారం సాధించుకోగలమని రమేష్ నాయుడు తెలియజేశారు. అంబేద్కర్ ఇండియా మిషన్ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ ఇండియా మిషన్ రాష్ట్ర నాయకులు రమేష్ నాయుడు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కన్వీనర్ పట్టెడ మురళి ఆధ్వర్యంలో అంబేద్కర్ ఇండియా మిషన్ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ నూతన కమిటీ కన్వీనర్‌గా జువ్వగుంట కొండయ్యను నియమించారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా అధ్యక్షుడు అలహరి శివ, జిల్లా కన్వీనర్‌గా పట్టెడ మురళి, జిల్లా కమిటీ సభ్యులు ఉక్కాల శ్రీనివాసులు, నంద ఓబులేసు, కర్నాటి వెంకటేశ్వర్లు, సురేష్, ఎఐఎం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

శిలా ప్రతిష్ట మహోత్సవం



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పెగళ్లపాడు పంచాయతీ పిచ్చిగుంట్ల పాడు గ్రామంలో శ్రీ పెద్ద ఐతయ్యవీరుడు, నాగారపమ్మ, నందీశ్వరశిలా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. రెండో రోజు ఆదివారం ఉదయం 8గంటల నుండి ప్రాతః కాల పూజ, జప, పారాయణాలు, ఆవాహిత, దేవతా హోమాలు, గణపతి రుద్ర, నవగ్రహ, చండి సుదర్శన, మూల మంత్ర హోమాలు, గ్రామోత్సవం జరుగ్గా, సాయంత్రం మహాస్నపనం, ధాన్యాధివాసం, పుష్ప శయాదివాసాలు, ఆదివాస హోమాలు, మంగళ హారతి, స్వస్తి తీర్థ ప్రసాద వితరణలు ఘనంగా జరిగాయి. శిలా ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద ఐతయ్య నాగారపమ్మ కృపకు పాత్రులు కాగలరని దేవస్థాన నిర్వాహకులు డబ్బు కొట్టు రమణయ్య కోరారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



మాట్లాడుతున్న భవన జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్

బహిరంగ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : 14వ తేదీ జరుగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం బహిరంగసభను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి.గోపాల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నెల్లూరు రూరల్ మండలంలోని పాత వెల్లంటి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్మికుల సంక్షేమానికి వాడకుండా అమ్మఒడి, నాడు-నేడు ఇలాంటి కార్యక్రమాలకు వాడడం దుర్మార్గమన్నారు. ఈ నిధులను కార్మికుల సంక్షేమానికే వాడాలని డిమాండ్ చేశారు. అనంతరం 12 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వస్సం పెంచలయ్య, పాదర్తి మదులను ఎన్నుకున్నారు. సభ్యులుగా పాదర్తి సుధాకర్, పాదర్తి చిరంజీవి, చిదడల వంశీ, పాదర్తి రవికుమార్, ఏసుపోగు నాగయ్య, కొంగి శ్రీహరి, పాదర్తి కృష్ణయ్య, కొత్త ప్రసన్నకుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అలూరు తిరుపాలు, మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్దన్, పళ్లవరపు చెంచయ్య, శ్రీపతి వెంకయ్య, పళ్లవరపు సుబ్రహ్మణ్యం, పాదర్తి మస్తాన్, పాదర్తి మస్తానయ్య, వస్సం రామచంద్రయ్య, పాదర్తి రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

'బామా' నిర్వాహకులకు ఆత్మీయ అభినందన

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న పాటిబండ్ల ఆనందరావు

బాలసుబ్రహ్మణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ (బామా) అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బెజవాడ రవికుమార్, లేబాకుల సుధాకర్‌రెడ్డిలను స్థానిక రామమూర్తి పేటలోని శిరిడి సాయి బాబా మందిర ఆవరణంలో బామా కార్యవర్గ సభ్యులు, అభిమానులు ఘనంగా ఆత్మీయ అభినందన కార్యక్రమం నిర్వహించారు. బామా సంస్థ స్థాపించి, గత 20 ఏళ్లుగా ఎన్నో ఘనమైన కార్యక్రమాలు, సంగీత, గాన పోటీలు నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత వయసు మీద బడి, ఓపిక ఉన్నప్పుడే తామే ఇక కార్యక్రమాలు నిర్వహించలేమని ప్రకటించి బామా సంస్థను మూసి వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులను శాలువాలు కప్పి, పూల మాలలు వేసి, పూలకోటలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి "పడమటిగాలి" నాటకరంగాలను పాటిలింపజే ఆనందరావు ముఖ్య అతిథిగా పాల్గొని బామా సంస్థ ద్వారా డాక్టర్ బెజవాడ రవికుమార్, లేబాకుల సుధాకర రెడ్డిలు చేసిన కళాసేవలను కొనియాడారు. కార్యక్రమానికి "చవేరా" అధినేత చెన్నా వెంకటరామయ్య అధ్యక్షత వహించారు. అన్నదాత (ప్రాస) మణి ఈ సందర్భంగా మాట్లాడుతూ సుధాకర్, రవి కుమార్ గొప్ప తనాన్ని తన ప్రాసతో కీర్తించారు. ఈ సందర్భంగా బామా కార్యవర్గ సభ్యులు మద్దూరు నరసింహా రావు, కృష్ణారెడ్డి, మహేష్ కుమార్, డాక్టర్ శ్రీ రామ్ మనోహర్ బాబు, టంగుటూరి శివప్రసాద్, తదితరులు ప్రసంగించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని బామా బాధ్యులను ఘనంగా సత్కరించారు.

అభివృద్ధిలో కొత్తూరు ముందంజ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ నల్లపరెడ్డి సహకారంతో కొత్తూరు గ్రామం అభివృద్ధిలో ముందంజలో ఉందని కొత్తూరు వైసిపి నాయకులు, కోవూరు నియోజకవర్గ యువజన విభాగ సభ్యులు కైలాసం శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొత్తూరులోని జగనన్న లేఅవుట్‌లో 31 గృహాలకు మంజూరైన సోక్ పిట్స్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్‌లో స్లాబ్ పూర్తయిన ఇళ్లకు సోక్ పిట్స్ పనులు ప్రారంభించామన్నారు. వీటిని రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తమ గ్రామ అభివృద్ధిలో ముందంజలో ఉందని గ్రామ అభివృద్ధికి కారుకులైన కోవూరు ఎంఎల్ఎ నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్ల రెడ్డి, వాకాటి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఖాజావలీ ఆశయ సాధనకు కృషి చేద్దాం..

- సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

సిపిఎం నేత ఖాజావలి విలాసవంతమైన జీవితం కాకుండా సాధారణ జీవితాన్ని గడిపి పార్టీ శ్రేయస్సు కోసం పనిచేశారని ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఖాజావలి సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఖాజావలి చిత్రపటానికి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ సిపిఎం సీనియర్ నాయకులు షేక్ సంధాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఖాజావలి పార్టీకి చేసిన కృషి ఎనలేనిదని ఆయన మరణానంతరం తన అవయవాలను వైద్య విద్యార్థుల పరిశోధనకు ఉపయోగించడం కోసం తన దానం చేయడం ఆయన సమాజ శ్రేయస్సు కోసం ఆలోచించే వ్యక్తిగా అర్థమవుతుందన్నారు. పార్టీ కోసం శ్రమించడమే కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పనిచేశాడన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రయత్నిస్తుందని దాన్ని వ్యతిరేకించడానికి యావత్ భారతదేశం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మతోన్మాద బిజెపిని ఓడించాలంటే వచ్చే ఎన్నికల తర్వాత ప్రత్యామ్నాయ లౌకిక కూటమి ఏర్పాటు చేయాలని, దానికి కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, ఐద్వా జిల్లా సెక్రటేరియట్ సభ్యులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళి పుల్లయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఏపి రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎల్‌కె ప్రసాద్, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య, డివైఎఫ్ఐ నాయకులు నందా శ్రీను, గద్దర్ బాబు, ఎఎస్‌పేట, మర్రిపాడు, అనంతసాగరం, సంగం, మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఖాజావలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మరమ్మతులకు గురైన బోరింగ్

- పట్టించుకోని అధికారులు



ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి పట్టణం 5వ వార్డు ఎస్‌టి కాలనీలో కొన్ని నెలల నుండి చేతి బోరింగు చెడిపోవడంతో ప్రజలు నీటికి పలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని పోయినప్పటికీ పరిష్కారం కాలేదని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో మున్సిపల్ వాటర్ కూడా సక్రమంగా సరఫరా కాకపోవడంతో సుమారు 50 కుటుంబాల ప్రజలు ఈ చేతి బోరింగు నీళ్లనే వాడుకుంటుంటారని తెలిపారు. ఇప్పుడు ఇది చెడిపోవడంతో నీటికి తీవ్ర ఇబ్బందులు ప్రజలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చెడిపోయిన చేతి బోరింగ్‌ను వెంటనే రిపేరు చేయాలని, మున్సిపాలిటీ కొళాయిల ద్వారా సక్రమంగా నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణమోహన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులు కలయిక

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో పరిధిలో ఉన్న రైల్వే మిక్సిడ్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో 1989–1990 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం నెల్లూరులోని తేజస్వి గ్రాండ్ హోటల్లో కలిసి విద్య బోధన నేర్పిన ఉపాధ్యాయులు భాస్కర్ రావు, బాబిరెడ్డి, సత్తి వాణి, పిటి మాస్టర్ లక్ష్మీనారాయణ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయిలోకి ఎదిగిన, చదువు చెప్పిన గురువులను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రిపోర్టర్ సుబ్బ రాయుడు, కీర్తి డిష్ ప్రొప్రైటర్ పేట శ్రీధర్, వార్డు మెంబర్ బొంత సుధీర్ బాబు, కాంట్రాక్టర్ కృష్ణ, వంట మాస్టర్ జయ కుమార్, బిజినెస్ మ్యాన్ దీన్ దయాల్, బెంగళూరు శేఖర్, విద్యార్థులున్నారు.

చంద్రబాబుపై అసత్య ఆరోపణలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పస లేని అవినీతి ఆరోపణలు చేసారని ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అలానే మళ్లీ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని నియోజక వర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవినీతి మచ్చలేని పరిపాలన అందించిన నాయకులు నారా చంద్రబాబు నాయుడును ఎటు వంటి సాక్ష్యాధారాలు లేకుండా అరెస్టు చేయడం దారుణమని ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు భాగంగా ఇలాంటి అక్రమాలకు పాల్పడుతూ ఆయన సైకో పరిపాలనకు ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆదివారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నిరసనను స్థానిక పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. తిరిగి మళ్లీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి రూరల్ మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లు రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటయ్య, పెంచలయ్య, తిరుమల నాయుడు, మైనార్టీ నాయకులు కౌన్సిలర్ గౌస్ బాషా, షబ్బీర్ మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా ఇతర నాయకులు ఉన్నారు.

సిఎం దిష్టిబొమ్మ దగ్ధం : నెల్లూరుపాలెం జాతీయ రహదారి వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను టిడిపి నాయకులు దగ్ధం చేశారు. మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అక్రమ మహారాష్ట్ర రిమాండ్ నేపథ్యంలో సిఎం జగన్‌మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దిష్టిబొమ్మ మొక్కలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

గృహ నిర్బంధంలోనూ నిరాహార దీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు అందుబాటులో ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలసి పట్టణంలోని తన స్వగృహంలో రెండవ రోజు ఆదివారం సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్ బాషా, వడ్డెర సాధికార సమితి నియోజకవర్గం అధ్యక్షుడు చల్లా మాల్యాద్రి, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం నాయకుడు ఎం.ప్రతాప్ రెడ్డి, దళిత నాయకులు జూగొండ కొండయ్య, పఠాన్ సుభాహన్, కోసూరు చెన్నయ్య, నందా మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పతనం ప్రారంభం : మాలేపాటి

ప్రజాశక్తి-కావలి



సామూహిక నిరసన దీక్షలో పాల్గొన్న మాలేపాటి, నాయకులు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆదివారం కావలి టిడిపి కార్యాలయం వద్ద నాయకులు సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. రెండోరోజు కూడా కావలి నియోజకవర్గంలో నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో కావలి కార్యాలయం వద్ద భారీ స్థాయిలో పోలీసులు మోహరించారు. మాలేపాటిని బయటకు రావద్దంటూ గృహ నిర్బంధం చేసిన నేపథ్యంలో నియోజకవర్గంలోని టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి కార్యాలయం వద్ద బైఠాయించి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చేరుకున్న పత్రిక విలేకరులతో మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ తమ అధినేత, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి అనుభవం ఉన్న మహోన్నతమైన వ్యక్తిని నిన్నటి రోజున అరెస్టు చేయడం బాధాకరమైన విషయంగా పరిగణించామన్నారు. చిన్న మచ్చ కూడా లేని చంద్రబాబుపై ఇటువంటి నేరారోపణలు చేయడం వైసిపి దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరే లేకుండా అరెస్టు ఎలా చేశారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి దొంగ కాబట్టి అందరిని దొంగలుగా చేయాలని ఇటువంటి చర్యలు చేపడుతు న్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఒకవైపు, మరోవైపు లోకేష్ ప్రజాదరణ పొందుతున్న విషయాన్ని జీర్ణించుకోలేక కుట్ర పన్ని ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. నిన్నటి రోజున అరెస్టు చేసి 72 సంవత్సరాల వయసున్న చంద్రబాబుని 24 గంటలసేపు వాహనాలలో తిప్పడం దారుణమన్నారు. ఈరోజు మనం చట్టాలు, రాజ్యాంగాలతో సంబంధం లేని ప్రభుత్వ పాలనను చూస్తున్నామన్నారు. తమ అరెస్టులకు బెదిరింపులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భయపడే రోజులు పోయాయని, రాబోయే రోజుల్లో ఒక్కొక్కరికి పూర్తి సినిమా చూపిస్తామని హెచ్చరించారు. పోలీసులను గుమస్తాలుగా ఉపయోగించుకోవడం మానుకోవాలని జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు. సైకో మైండ్‌సెట్‌తో రాష్ట్ర ప్రజలను అధోగతి పాలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికేదక్కిందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుంది చాలక, క్రమశిక్షణ కలిగిన టిడిపి అధినేతనే అరెస్టు చేయించడంతో వైసిపి ప్రభుత్వానికి బ్యాడ్ టైం స్టార్ట్ అయిందని, సైకో పాలనకి సెండ్ ఆఫ్ చెప్పే రోజులు దగ్గర కువచ్చాయని హెచ్చరించారు. ఈ దీక్షలలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, పోతుగంటి అలేఖ్య, గుండ్లపల్లి శివాజీ, ఏగూరి చంద్రశేఖర్, మంచాల ప్రసాద్, బూచి రవి యాదవ్, ప్రళయకావేరి మల్లికార్జున (చేపల మల్లి), చిట్టబత్తిన మాల్యాద్రి, కోసూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై ఖండన


ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తున్నా మని ఎంఆర్ పిఎస్, ఎంఎస్ పి నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం కావలి టౌన్‌లోని జర్నలిస్టుక్లబ్‌లో విలేకరుల సమావేశం, ఎంఎస్‌పి నియోజక వర్గ కన్వీనర్ అక్కిలగుంట ఏసు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసు దేవరావు మాదిగ పాలకులు ఎవరైనా కక్షపూరిత అప్రజాస్వామిక, నియంతృత్వ వైఖరిలను విడనాడి, రాజ్యాంగ ప్రజాస్వామ్య సూత్రాలకు లోబడి పని చేయాలన్నారు. నాడు దళితుడైన డాక్టర్ సుధాకర్‌పై వ్యవహరించిన తీరు, నేడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు వరకు చూస్తే రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందన్నారు. దీన్ని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి తీవ్రంగా ఖండిస్తున్నామని ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కోకన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు గోచిపాతల వేంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్‌పి మహిళా ఇన్‌ఛార్జి గేరా జానకి మాల, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ బి.మనోహర్, టౌన్ అధ్యక్షులు మంద మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతకు పొంగళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రి పాడు, పొంగూరు గ్రామాల్లో గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి భక్తులు ఆదివారం ఘనంగా పొంగళ్లు నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో గ్రామస్తులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని పొంగళ్లు పొంగించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం అర్పించారు. పాడిపంటలు, పశుసంపద కలకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో గ్రామం కళకళలాడి సకాలంలో వర్షాలు కురిసి మంచి దిగుబడులు రావాలని గ్రామ దేవతను కోరారు.

టిడిపి నాయకుల నిరాహార దీక్ష



ప్రజాశక్తి-అల్లూరు : మండల టిడిపి కార్యాలయం లో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రెండోరోజు మండల పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు మండల కార్యవర్గ సభ్యులు ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం కొనసాగింది. కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడు బయటికి రాని పక్షంలో దీన్ని ప్రజా ఉద్యమంగా మలుస్తామని పార్టీ కేడర్‌ని సంసిద్ధం చేసి ప్రజలను ఈ ఉద్యమంలో భాగస్వాములు చేసుకొని ఉప్పెనగా మారుతుందని రాబోయే రోజు ప్రజలే బుద్ధి చెపుతారని బీద గిరిధర్ అన్నారు. కార్యక్రయంలో బండి శ్రీనివాసులు, అరగల రమణయ్య, కృష్ణ చైతన్య, చెంతాటి రాజశేఖర్ బాబు, కావలి జగన్, రాజేంద్ర, దయాకర్, హరీష్ పాల్గొన్నారు.